తీయటి ముద్దు

-మోహనహరి

ఫిలిం చూస్తున్నాను.

రకరకాల మనుషులు ఊగుతున్నారు. జోగుతున్నారు. ఆడామగా ఎదురెదురుగా అర్ధకౌగిలింతల్లో, వెర్రి మొర్రి నవ్వుల్లో, పూర్తిగా గాలిలో తేలుతున్నట్టే వున్న దృశ్యాన్ని చూస్తున్నాను.

అలాంటివి నాకేం కొత్తకాదు. నా బతుకు తెరువు అలాంటిదేమరి.

సుమిత్ర నాదగ్గరకు వచ్చి ''అతనొచ్చాడు'' అంది.

నవ్వొచ్చింది. పెద్దగా విరగబడి నవ్వాను. మనసు భగ్గుమంటోంది. అయినా ఇంకా పగలబడి నవ్వుతున్నాను. తెరలు తెరలుగా నవ్వుతూ పొట్టమీద చెయ్యేసుకుని నవ్వుని ఆపుకోవాలని ప్రయత్నించాను. నవ్వు మాత్రం ఆగడం లేదు.

''వచ్చాడా? సరేలే. డబ్బులిస్తానంటున్నాడు కదా. ఇంకేమి?'' అన్నాను.

''బాగా డబ్బున్నవాడు. చిత్రకారుడట. అతను అందరిలాంటి వాడు కాడు. జాగర్తగా డీల్ చెయ్యాలి.''

హెచ్చరించింది సుమిత్ర. అతనెక్కడ చేజారి పోతాడేమోనని దాని భయం.

నేనూ, సుమిత్ర ఒక ప్రైవేటు కంపెనీలో పన్చేస్తున్నాము. వాళ్ళిచ్చే ముష్టి ఆరువందలు ఇంటి అద్దెకి సరిపోదు. అందుకే మేమిద్దరం నిర్ణయించుకున్నాం. రాత్రవగానే కస్టమర్లను ఆకర్షిస్తాము. వాళ్ళు వస్తారు. డబ్బులిస్తారు. ప్రతిఫలంగా వాళ్ళకి స్వర్గసుఖాలను అందిస్తున్నాము. ఇదీ మా రొటీన్ జీవితం.

అతడు నా శరీరం కోసం రాలేదట. కేవలం నన్ను చూట్టానికి వచ్చాడట! బాగుంది. ఇదొకవంక.

మగవాళ్ళంతా స్వార్థపరులు. ప్రేమిస్తున్నాను, ఆరాధిస్తున్నాను అంటారు. తీయ తీయని మాటలు చెప్తారు. తీరా పనయ్యాక ఆదరాబాదరగా వెళ్ళిపోతారు.

''అందరిలో ఇతనొకడు. చూద్దాం.'' అనుకున్నాను.

బాత్రూం కెళ్ళి కావాలని గంట సేపు స్నానం చేశాను. కొత్త చీరె కట్టుకున్నాను. మల్లెపూలను పెట్టుకున్నాను. తీరిగ్గా అద్దం ముందు కూర్చుని రెడీ అయ్యాను. అద్దంలో నన్ను నేను చూసుకున్నాను. సందేహం లేదు. నా అంగాంగాలు ఎక్కడెక్కడ ఉండాల్సినంత మేరకే ఉన్నాయి. విచ్చుకున్న యవ్వనంలో పొంకమైన, బింకమైన అవయవాల సొగసు సౌష్టవం పుష్కలంగా ఉంది.

అతనికెదురుగా సోఫాలో కొచ్చి కూర్చున్నాను. అతనికి ఇలాంటి వ్యవహారం కొత్తలా వుంది. బిడియపడుతూ సోఫాలో తెగ ఇబ్బంది పడిపోతున్నాడు.

నవ్వాను.

అతడు అందంగానే ఉన్నాడు. చక్కటి ముక్కు, సన్నటి మీసాలు, పెదాలపై చెరగని చిర్నవ్వుల తడి. రోమన్ హీరోలా ఉన్నాడు.

మెల్లిమెల్లిగా అతని చూపులు పూలబాణాలై నా మనసుని గిలిగింతలు పెడుతున్నాయి.

సోగకళ్ళతో మత్తుగా చూసేసరికి తమాషాగా గుటకలు వేసిన మగాళ్ళని చూశాను. నన్ను తాకాలని వాళ్ళ ఆత్రం చూశాను. ఇతను మాత్రం అలా ప్రవర్తించడం లేదు.

సమ్ థింగ్ డిఫరెంట్!

సైలెన్స్ ఈజ్ బెటర్ దెన్ గోల్డ్ అనుకుంటున్నాడా? ఏమైనా అతని కళ్ళల్లో కామం తాలూకు కసి లేదు. మరేదో ఉంది. అదేమిటో నాకు బోధపడటం లేదు.

అడల్ట్స్ ఓన్లీ!

నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

''ఉండండి. ఇప్పుడే వస్తాను.''

ఇంట్లోకెళ్ళి రెండు గ్లాసుల్లో పళ్ళ రసాలు తెచ్చి టీపాయ్ మీద పెట్టాను. ''అదే పనిగా చూస్తున్నారు. అలా చూస్తూ కూర్చోవడమేనా? లేక...'' అన్నాను రెచ్చగొడుతూ.

పెదాలు విడీవిడకుండానవ్వాడతను.

నేను కావాలని పూర్తిగా ముందుకి వంగి అతనికేసి చూస్తూ ''పళ్ళ రసం తీసుకోండి.'' అన్నాను. ఎందుకో కేవలం ఇతని దగ్గరే అలా చేస్తున్నాను. వేరే వాడి దగ్గరైతే ఇంతాలస్యం చేయను.



నా పైట అలవోకగా కిందికి జారిం ది. నాపైట జారిందంటే చలించని మగాడు లేడు. అంత ఆకర్షించే ఒంపుసొంపులు నావి.

అతని చూపుల్లో ఏమాత్రం మార్పులేదు. చిరాకు పడ్డాను. పవిట సర్దుకుని కూర్చున్నాను. ఏదో మాట్లాడాలి ''రోజూ వస్తారా?'' అన్నాను.

''వస్తాను'' అన్నాడు ముక్తసరిగా

''కేవలం నన్ను చూడ్డానికి ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నారా?!

''ఔను. ఇన్నాళ్ళికి నా జీవితం సార్థకమైంది. మిమ్మల్ని చూస్తుంటే చాలు. ప్రతి క్షణం, అనుక్షణం మిమ్మల్ని చూస్తూ గడుపుతాను-జీవితమంతా'' అన్నాడు పెదాల మీద చిర్నవ్వుని తొలకనీయకుండా.

ఇలా ఎంతమంది ఎన్ని రకాలుగా పొగిడారు. వాళ్ళందరి ఉద్దేశ్యం ఒక్కటే! వాళ్ళకి నా శరీరం కావాలి. మరి ఇతనికి మాత్రం నా శరీరరం వద్దు. కేవలం నా సౌందర్యాన్ని మాత్రమే చూస్తూ కూర్చుంటాడట!

మహా ఇబ్బందిగా కదిలాను. కస్టమర్ దగ్గర అలా ఉత్తిగా కాలం గడపడం నాకు అలవాటు లేదు. ఏమో? బెట్టు చేస్తున్నాడేమో? లేక నన్ను పరీక్షిస్తున్నాడేమో! చూస్తాను. అతని నిగ్రహమెంతో అదీ చూస్తాను.

మెల్లగా అతని పక్కనకెళ్ళి కూర్చున్నాను. భుజం మీద చెయ్యేశాను. కళ్ళల్లో కళ్ళు పెట్టి మత్తుగా చూశాను.

''ఇంకా ఎంత సేపు?'' అన్నాను మత్తుమత్తుగా.

మళ్ళీ అదే చిరునవ్వు. కొద్దిగా నా దగ్గరకు జరిగాడు. సున్నితంగా నా బుగ్గలను తాకాడు. ఒళ్ళు జిళ్ళుమంది. ఏదో అయిపోతోంది. కళ్ళు మూసుకున్నాను. అతని చేతులు నా కనురెప్పల్ని తాకాయి. పెదవులు ఎలా ఒంపులు తిరిగాయో అలాగే అతని స్పర్శ కదులుతూంది.

మనసులో నవ్వుకున్నాను.

అతని నిగ్రహం నీరు కారిపోతోంది. నాకు తెలుసు-అతను మరింత ముందుకు ప్రోసీడ్ అవుతాడని, తప్పకుండా నా సున్నితమైన అంగాంగాలను స్పర్శిస్తాడని. కానీ, అలా జరగలేదు. పెదవులను తాకిన స్పర్శ దూరమైంది. అతను దూరంగా జరిగి కూర్చున్నాడు.

కళ్ళు తెరిచాను. అతనివి అవేచూపులు. ఇది నాకు వింతానుభవం! అతనిలోని ఓర్పుని చూసి నిర్ఘాంతపోయాను.

సుమిత్ర తలుపు తట్టింది. వాల్‌క్లాక్ వైపు చూశాను. రెండు గంటలు ఒక ఆడా ఒక మగ మనిషి...ఒంటరిగా..ఏదీ జరగకుండా..ఉన్నారంటే ఆశ్చర్యమే!

అతని ముఖంలో అకస్మాత్తుగా నిరాశ. నిస్పృహ. ''నేనిప్పుడే కదా వచ్చింది.'' అన్నట్లు చూశాడతను. ఏదో గుర్తుకు తెచ్చుకుని సోఫాలో పెట్టిన కాగితాలను తీసి చూపించాడు.

అవన్నీ నా చిత్రాలే!! ఒక్కొక్క చిత్రంలో ఒక్కోరకమైన అందాన్ని చిత్రించాడతను.

''ఇంత సహజంగా వేశారు. నన్నెప్పుడు చూశారు మీరు?'' అడిగాను గోముగా.

''చాలాసార్లు. రోజూ చూస్తున్నాను.'' అన్నాడు.

''ఇందూ! ఇందూ!!'' పిలుస్తోంది సుమిత్ర.

''చంద్రంగారూ! చంద్రంగారూ!!'' మళ్ళీ తలుపు తడుతోంది.

అతను లేచాడు. ''మళ్ళీ రేపొస్తాను.'' అన్నాడు.

నా మనసు, నా శరీరం రెండూ ఉస్సూరు మన్నాయి. అంతసేపు వృధాగా కూర్చోవడం అలవాటు లేని నా శరీరం తాపంతో తల్లడిల్లిపోయింది. అందుకే అకస్మాత్తుగా అతన్ని గాఢంగా కౌగలించుకున్నాను. అతని పెదవులపైన ఒక ముద్దు పెట్టాలని ప్రయత్నించాను.

''వద్దు. వద్దు'' అన్నాడు. నా నుంచీ విడిపించుకుని దూరంగా జరిగాడు. చటుక్కున తలుపు తెరుచుకుని వెళ్ళిపోయాడు.

సుమిత్ర నవ్వుకుంటూ నాకెదురుగా వచ్చింది. నా మొహం చూసీ అంతసేపు ఏమీ జరగలేదని పసిగట్టేసింది.

''ఇందూ! పోనీ. అతనికి బదులుగా నేను ముద్దెట్టుకోనా?'' అంది.

అసలు సంగతి దానికి తెలిసిపోయిందని మనసులో ఉక్రోషం. ''ఛీ..పోవే.'' అనేసి బెడ్ మీదకి వచ్చి వాలిపోయాను.

సుమిత్ర సున్నితంగా నా తల నిమిరింది. ''మనలాంటి వాళ్ళు అన్ని అనుభవాలకి అతీతంగా ఉండాలి.'' అని అనునయిస్తోంది.

నా మనసులో ఏవేవో ఆలోచనలు రూపం లేని వూహలు!!

చంద్రం మళ్ళీ తిరిగి వచ్చాడు. ఎగిరెగిరి వూగుతున్న నా కుచద్వయాన్ని, అద్భుతంగా అదురుతున్న నా నడుముని, వూరించే నా వూరువుల బరువు సౌందర్యాన్ని అతడు ఆకలిగా చూస్తున్నాడు.

నా శరీరంలో ఇమడలేక పొంగి పొర్లుతున్న వయసు, ముఖంలో, కళ్ళల్లో, చెక్కిళ్ళలో మిరుమిట్లు గొలిపే యవ్వనం వంపులు అతని మనసుని రెచ్చగొడుతున్నాయ్.

అల్లరిగా నవ్వాను. కవ్వింపుతో అతన్ని పెనవేసుకున్నాను.

చంద్రం నాతో పోటీ పడుతున్నాడు. కామక్రీడ సరస సల్లాపంలో నన్ను తనలో ఐక్యం చేసుకోవాలని ప్రయత్నిస్తు

A జోక్స్

ముద్దు

తొలిరాత్రి భర్త భార్యను ప్రేమగా దగ్గరకు తీసుకుని పెదాలపై గాఢంగా ముద్దుపెట్టుకుని ''ఎలా వుంది?'' అని అడిగాడు. అందుకా భార్య ''నా శ్రాద్ధంలా వుంది. అదే సుధాకరం అయితే ఆమాంతం కౌగిట్లోకి తీసుకుని యాపిల్ పండుని కొరికినట్టు కసుక్కున కొరికి దబ్బ పండును నలిపినట్టు నలిపిపారేసేవాడు''

అంది ధుమధుమలాడుతూ.

వల్లూరి సోమరాజు (నీలాద్రిపురం)

★★

ఇద్దరు భార్యను ఏడిపించడం పనిగా పెట్టుకున్న ఓ భర్త బయటకు వెళుతూ- ''ఓసేయ్! నలుగురు పిల్లల తల్లి బయటకు వెళుతున్నాను జాగ్రత్త'' అన్నాడు.

''త్వరగా రండి ఇద్దరు పిల్లల తండ్రిగారు'' చురక అంటించింది భార్య.

-సాయి చంద్ర (ఇటుకలపాడు)

న్నాడు.

''ఇందు బాలా! నా ఇందుబాలా!!'' అంటూ నా చెవిలో గుసగుసలాడుతు న్నాడు.నేను పిచ్చిదాన్నయిపోయాను. అతని జుట్టు పట్టుకుని తలని వూగించీ వూగించీ నా వక్షస్థలం మీదికి చేర్చుకున్నాను. కసిగా ముద్దెట్టుకున్నాను. పెదవుల్ని కొరికాను. అయినా నేనే ఓడిపోతున్నాను.

ఓటమిలో కూడా ఎంతానందం! ఎంత తృప్తి!!

అతడొక్కక్కచోట స్పర్శిస్తూంటే నా నరాలన్నీ జివ్వు జివ్వుమంటున్నాయ్.

చంద్రం నా నుదుటి మీద తీయటి ముద్దు పెట్టాడు. మరింత కిందికి జరిగిన నా ఎర్రటి అధరాలపైన తన ఎర్ర ఎర్రని పెదవులతో గట్టిగా వత్తాడు.

నాలో మైకం కమ్మేసింది. అతని మెడచుట్టూ చేతులేసి మోహావేశంతో చుట్టేసుకున్నాను.

అతడు మరోసారి నా పాలిండ్ల మీద మరో చిలిపి ముద్దు పెట్టాడు...

గోడ గడియారం శబ్దం చేసింది!!

ఉలిక్కిపడ్డాను. అదంతా నా భ్రమ! నా కౌగిట్లో సుమిత్ర నలిగిపోతోంది. అది నవ్వుతుంటే పక్కకు జరిగి పడుకున్నాను.

ఇప్పుడు నా మనస్సు అతనిచ్చే ఒకే ఒక ముద్దుకోసం పరితపిస్తోంది. నా దేహంలో కనిపించని అగ్నిజ్వాలల్ని రేపిన మొదటి మగాడతను.

మరుసటి రోజు నా కోరిక తీరుతుందని ఆశపడ్డాను.

చంద్రం సరిగ్గా టైముకే వచ్చాడు. సుమిత్ర చేతిలో డబ్బులందిస్తూ పలకరింపుగా నవ్వాడు. సుమిత్ర తలుపేసి వెళ్ళిపోయింది.

ఈసారి సరాసరి నా పక్కనే కూర్చున్నాడు.

''నువ్వెంత అందగత్తెవో నీకు తెలుసా? ఒకసారి చూస్తే చాలదు. నిజం'' అన్నాడు. ఆ ఒక్కమాట తర్వాత మళ్ళీ అవే చూపులు. అవే భావాలు.

అతణ్ని రెచ్చగొట్టాలని సుతారంగా అతని పెదవులపైన ముద్దు పెట్టబోయాను. అతను వెనక్కి జరిగాడు. ఇహ లాభం లేదనుకుని మరింత గట్టిగా వాటేసుకున్నాను.

చంద్రానికి కోపం వచ్చినట్లుంది. నన్ను దూరంగా నెట్టేశాడు. నాకెంతో అవమానించినట్లయింది. కోపం వచ్చింది. ''నువ్వు మగాడివేనా?'' అన్నాను రోషంతో.

''ఇందూ! నాకు నీ ఒళ్ళు వద్దు. నిన్ను చూస్తూ ఉండాలి నేను. అంతే. కావాలంటే ఇంకా రెండింతలు డబ్బిస్తాను.''

నాకు చీదర పుట్టింది.

''నువ్వూ వద్దు. నీ డబ్బూ వద్దు. వెళ్ళు. వెళ్ళిపో.'' బిగ్గరగా అరిచాను. పిచ్చిదానిలా తలలో తరుముకున్న సన్నజాజి పువ్వుల్ని తీసి విసిరికొట్టాను.

''నేనంటే నీకు ఇష్టం లేదు. నువ్వు శాడిస్ట్‌వి. డబ్బు పారేసి నన్ను చిత్రహింసలు పెడుతున్నావ్. వెళ్ళు. వెళ్ళిపో. నీ డబ్బు తీసుకుని వెళ్ళిపో.'' చాలా గట్టిగానే అరిచాను.

నా అరుపులు విని సుమిత్ర తలుపు తెరుచుకుని వచ్చింది. అయోమయంగా చూస్తోంది.

''సుమిత్రా! యీ ఇందుబాల దగ్గర ఎంతోమంది పడుకున్నారు. శారీరకంగా హింసలు పెట్టారు. వీడు అలా కాదు. పడుకోకుండా నన్ను నరకయాతన పెడుతున్నాడు. నేనిక భరించలేదు. వీడ్ని బయటకు నెట్టేయ్.'' అన్నాను.

చంద్రం తలొంచుకున్నాడు. కాసేపయ్యాక మౌనంగా బయటకు వెళ్ళిపోయాడు.

''అదిగో.అదే. నేను భరించలేని విషయం. నన్ను పిసికి పిసికి నలిపి నలిపి బాధ పెట్టినా భరించగల్ను. కానీ ఒక్క ముద్దుకూడా పెట్టని మగాడెందుకూ? వద్దు. మరోసారి అతణ్ణి రానివ్వకు. అంతే''

సుమిత్రని హెచ్చరించాను. ఆ రాత్రంతా నిదుర పట్టలేదు. పొద్దున్న నీరసించి పోయాను. బెడ్ మీద్నుంచీ లేవలేకపోయాను. నా ఒళ్ళు కాలిపోతోంది. జ్వరం. మానసిక వేదనతో జ్వరం వస్తుందా? వస్తుందేమో!!

ఆనాటి నుంచీ చంద్రం జాడనే తెలీలేదు. మూన్నెళ్ళ తర్వాత తెలిసింది. చంద్రం హాస్పిటల్లో ఉన్నాడట! నా మనసు మాత్రం అతని కోసం ఎంత ఎదురు చూసిందో నాకు తెలుసు.

నాకు జ్వరం వచ్చిందని చంద్రానికి తెలిసిందట! ఆ హడావిడిలో స్కూటర్ మీద వేగంగా వస్తుంటే ట్రక్కు గుద్దుకుందట! తలకి బలమైన గాయాలు తగిలాయట!

మనసాపుకోలేక పోయాను. సుమిత్రని వెంట బెట్టుకుని వెళ్ళాను.

చంద్రం బెడ్ మీద కూర్చున్నాడు. ఎటో శూన్యంలోకి చూస్తున్నాడు.

అతని దగ్గరకు వెళ్ళాను.

''ఇందుబాలా?!'' అన్నాడు. ఇంకా ఎటో చూస్తున్నాడు.

స్టిస్టర్ మందివ్వడానికి వచ్చింది.

''ఇప్పుడెలావుంది? స్టిస్టర్'' అని అడిగాను.

''పాపం. తలకి బలమైన గాయం తగిలింది. కంటి చూపు పోయింది.''

స్టిస్టర్ మాటలు నన్ను నిలువెల్లా వణికించాయి. ఆమె వెళ్ళిపోయాక చంద్రం దగ్గరకు వెళ్ళాను.

''ఇందూ! నువ్వొస్తావని నాకు తెలుసు. నా కంటి చూపు పోతేనేం? నేనింకా నిన్ను చూడగల్గుతున్నాను. చూడు. నేనింకా నీ చిత్రాలను వేస్తున్నాను.'' దిండు కింద దాచుకున్న లెటర్‌పాడ్ తీసిచ్చాడు.

ప్రతి పేజీలో నా బొమ్మే!!

ఒక్కొక్క బొమ్మలో ఒక్కొక్క భావం!

ఒక చిత్రం దగ్గర మాత్రం ఆగిపోయాను. ఆ చిత్రాన్ని పదే పదే చూస్తున్నాను. దుఃఖం ఆపుకోలేకపోయాను. అతని కాళ్ళదగ్గర కూర్చుని కరువుదీరా ఏడ్చేశాను.

నాతో బాటూ సుమిత్ర కూడా ఏడుస్తోంది.

''ఇందూ! నీకు కావల్సింది నేనిస్తాను. కానీ, ఇదే మొదటిసారి. ఇదే ఆఖరిసారి'' వార్డ్‌లోని వాళ్ళంతా చూస్తున్నారని అతనికి ధ్యాసే లేదు. వాళ్ళందరి సమక్షంలో నా పెదవుల మీద పెదవులు ఆనించి ముద్దు పెట్టుకున్నాడు. అదొక తీయటి ముద్దు. తన చిత్రంలో చిత్రించుకున్న ముద్దులాంటి ముద్దు అది. ఆ ముద్దులో యావత్ ప్రపంచాన్ని కైవసం చేసుకునే శక్తి ఉంది!

డబ్బుకోసం శీలాన్ని అమ్ముకుని రాతిబొమ్మలాంటి నా బ్రతుకులో ఒకే ఒక ముద్దుతో జీవం పోసేశాడు.

నేనిప్పుడు మునుపటి ఇందుబాలని కాను. ఇంతకాలం...విచ్చలవిడిగా పెరిగిన గడ్డిలా...సులువుగా పశువులకి అందిన గడ్డిలాంటి నన్ను తన హృదయం అనే ఉద్యానవనంలో ఒక పూలమొక్కలా మార్చేశాడు.

నేనిప్పుడు చంద్రం కోసం ఆహ్వానిస్తున్న కొత్త ఇందుబాలని!

కేవలం అతని పరిచారికలా జీవిస్తున్న ఇందుబాలని!

ఎప్పటికైనా చంద్రం నావాడవుతాడని చకోర పక్షిలా మారిన ఇందుబాలని నేను!

కేవలం శారీరక బంధం ప్రధానం కాదని మానసిక బంధం కూడా అతి ముఖ్యమైనదని గ్రహించిన ఇందుబాలని నేను!

నేనిప్పుడు నిజంగా కొత్త ఇందుబాలని!!

★

అతడొక్కక్కచోట స్పర్శిస్తూంటే నా నరాలన్నీ జివ్వు జివ్వుమంటున్నాయ్. చంద్రం నా నుదుటి మీద తీయటి ముద్దు పెట్టాడు. మరింత కిందికి జరిగిన నా ఎర్రటి అధరాల పైన తన ఎర్ర ఎర్రని పెదవులతో గట్టిగా వత్తాడు. నాలోమైకం కమ్మేసింది. అతని మెడచుట్టూ చేతులేసి మోహావేశంతో చుట్టేసుకున్నాను.